ఆగని నేరాలు.. పెరిగిన చోరీలు

(మొదటిపేజీ తరువాయి)

వాటిలో ఎక్కువగా ఇండ్లలోనే జరుగుతున్నాయి.

గతమెంతో ఘనం..

ఎంత పెద్ద ఘరానా దొంగల ముఠా అయినా హైదరాబాద్ పోలీసుల నుంచి తప్పించుకోలేరన్న పేరు కమిషనరేట్‌కు ఉండేది. దేశంలోనే దొంగలను పట్టుకోవడంలో, నేరాలను అదుపుచేయడంలో గత ప్రభుత్వంలో ఘనమైన చరిత్ర కలిగిన హైదరాబాద్ పోలీసులు.. ప్రస్తుతం అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకోవడంలో వెనకబడుతున్నారు. టెక్నాలజీ సహకారం లేకుండా తమ మేధస్సుతో మానవ వనరులతో సంచలన కేసులను ఛేదించిన హైదరాబాద్ పోలీసులు.. ప్రస్తుతం 24 గంటలు టెక్నాలజీ అందుబాటులో ఉంటున్నా.. నిందితులను పట్టుకోలేకపోతున్నారు.

సుమారు 1300 చోరీలు..

2023 లో వివిధ రకాల దొంగతనాలు 3063 జరిగితే 2024లో చోరీల సంఖ్య 3768 చోరీలు జరిగాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు సుమారుగా 1300 చోరీలు జరిగినట్లు అంచనా. అందులో కాచిగూడ, బంజారాహిల్స్, జూబ్లిహిల్స్, హిమాయత్‌నగర్, అఫ్జల్‌గంజ్ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా చోరీలు జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. అంతర్రాష్ట్ర ముఠాలు సిటీలో తిరగడానికే భయపడే రోజుల నుంచి హైదరాబాద్‌కు వచ్చి చోరీ చేసి ఆరునెలల పాటు బయట ప్రాంతాల్లో ఎంజాయ్ చేసి మళ్లీ సిటీకి రావచ్చని ఇటీవల పోలీసులు పట్టుకున్న నేపాలీ దొంగలు చెప్పినట్లు సమాచారం.

గాలింపు దారి తప్పుతోందా..

దొంగలను పట్టుకోవడానికి బృందాలుగా వెళ్తున్న పోలీసుల గాలింపు చర్యలను దొంగలు తప్పుదారి పట్టిస్తున్నారని గాలింపు బృంద సభ్యుడొకరు చెప్పారు. టెక్నాలజీ వాడకంలో తమకంటే అడ్వాన్స్‌గా ఉండటం వల్ల తమ కదలికలను పసిగడుతున్నారని, దొంగల కదలికలను తాము పసిగట్టినప్పటికీ అక్కడకు చేరుకునే సమయానికి వారు పరారవుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని సదరు పోలీసులు తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పెద్దగా స్పందన లేదు. అఫ్జల్‌గంజ్ కేసు విషయంలో కానీ, కాచిగూడ కేసులో కానీ దొంగల కంటే పోలీసులే ముందుగా వారి ప్లాన్లు పసిగట్టారు. కానీ ఆచరణలో మాత్రం దొంగలు పోలీసుల కళ్లుకప్పి పారిపోయారు. కాసుల వేటలో పడుతున్న కొందరు ఖాకీలు కేసులను తప్పుదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సమీక్షలప్పుడు ఏదో ఒక సాకు చెప్పి తప్పించుకుంటున్నారు. ఈ క్రమంలో

నిర్లక్ష్యాన్ని అలుసుగా తీసుకుంటూ..

పోలీసుల వైఫల్యాన్ని, నిర్లక్ష్యాన్ని అలుసుగా తీసుకుంటున్న దొంగల ముఠాలు నగరంపై పంజా విసురుతున్నాయి. పోలీసులు వారిని పట్టుకోలేక కొద్దిరోజులు గాలింపు చర్యలు చేపట్టి తర్వాత చేతులెత్తేస్తున్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న నేరాల నియంత్రణకు సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షలు పెట్టినా.. నేరాల రేటు తగ్గడం లేదని పోలీసు అధికారి ఒకరు చెప్పారు. దీనికి కారణం పోలీసు శాఖలో ఉన్న వివిధ విభాగాలు ప్రత్యేకించి సీసీఎస్‌లో కొందరు పోలీసు అధికారుల తీరు నేరగాళ్లను పట్టుకోవడంలో వైఫల్యానికి కారణమన్న అభిప్రాయాన్ని ఆ అధికారి వ్యక్తం చేశారు.

కొవిడ్‌ను ఎదుర్కొంటాం

- అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం
- మాస్కులు, స్వీయ నియంత్రణ తప్పనిసరి
- 'నమస్తే'తో హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి

అధికారి డాక్టర్ వెంకటి

సిటీబ్యూరో,మే23, (నమస్తే తెలంగాణ): దేశంలో మళ్లీ కరోనా కలకలం స్పష్టిస్తుండటంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి 'నమస్తే'తో ప్రత్యేకంగా మాట్లాడారు. కొవిడ్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామంటూ.. ఇప్పటికే గాంధీ వైద్యశాలలో 30 పడకలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే..

గాంధీలో 30 పడకలు ఏర్పాటు..

జిల్లాలో కరోనా కేసులు వస్తే సత్వర చికిత్సలందించేందుకు ఇప్పటికే వైద్యసిబ్బంది అలర్ట్‌గా ఉన్నారు. గతంలో మొదటి, రెండు వేవ్‌లలో జిల్లాలో 99ప్రైవేట్ ఆసుపత్రుల్లో 11650 పడకలు, ప్రభుత్వాసుపత్రుల్లో 3484 పడకలను సిద్ధం చేసి వైద్యసేవలందించాం. ఇప్పటికూడా పలు ఆసుపత్రుల్లో కొవిడ్ సెంటర్లను కొనసాగిస్తున్నాం. వాటితో పాటు కొవిడ్ నోడల్ సెంటర్ గాంధీలో ఇప్పటికే 30 పడకలను అందుబాటులోకి తెచ్చాం. జిల్లాలో కేసులు పెరిగితే పడకల సమర్థ్యాన్ని పెంచుతాం.

స్వీయనియంత్రణ తప్పనిసరి..

ధీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు, వృద్ధులు, చిన్నారులు, గర్భిణిలు, బాలింతలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. జలుబు, దగ్గు వంటి సాధారణ లక్షణాలు ఎక్కువ రోజులున్నా కూడా వైద్యులను సంప్రదించండి. కరోనాతో పాటు ఇతర రోగాలు మన దగ్గరికి రాకుండా ఉండాలంటే మనం నిత్యం పరిశుభ్రత పాటించడం అవసరం.

సామర్థ్యం పెంచుతాం..

జిల్లాలోని చెస్ట్ ఆసుపత్రి, కింగ్‌కోటీలోని జిల్లా ఆసుపత్రి, గాంధీ జనరల్ ఆసుపత్రి, నాంపల్లి ఏరియా ఆసుపత్రి, ఈఎస్ఐసీ ఆసుపత్రి, ప్రభుత్వ మెంటల్ కేర్ ఆసుపత్రి, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, ఫీవర్ ఆసుపత్రి, జంగమ్మెట్, లాలాపేట, సీతాఫల్‌మండి, శ్రీరాంనగర్ యూసీహెచ్‌సీలు, గోల్కొండ ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ ఈఎన్‌టీ ఆసుపత్రి, మలక్‌పేట ఏరియా ఆసుపత్రి, బార్కస్ సీహెచ్‌సీల్లో గతంలో సరిపడా పడకలు సిద్ధం చేసి వైద్యసేవలందించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కోవిడ్‌ను ఎదుర్కొనేందుకు సైతం ఈ తరహాలోనే సిద్ధం చేస్తాం. కేసుల దృష్ట్యా పడకల సామర్థ్యం పెంచుతాం. సరిపడా ఆక్సిజన్ అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటాం.

కాంతిదత్ తొనంగిపై కేసు

నయోమీ కాఫీషాపు పేరుతో మోసం

అతని తల్లి శ్రీదేవిపై కూడ కేసు నమోదు

బంజారాహిల్స్, మే 23: సినీతారలు, సెలబ్రిటీలు తన వ్యాపారంలో భాగస్వాములు అంటూ నమ్మించి పెట్టుబడుల పేరుతో మోసాలకు పాల్పడుతున్న సస్టెయిన్ కార్ట్, తృతీయ జువెలర్స్ సంస్థల వ్యవస్థాపకుడు కాంతిదత్ తొనంగి, అతడి తల్లి శ్రీదేవి తొనంగితో పాటు డ్రైవర్ మీద బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. సోమాజిగూడకు చెందిన వ్యాపారి కాముని అక్షయ్‌కి 2023 అక్టోబర్‌లో సస్టెయిన్ కార్ట్ వ్యవస్థాపకుడిని అంటూ కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయం అయిన కాంతిదత్ తొనంగి తాను నగరంలోని పలు ప్రాంతాల్లో నవొమీ పేరుతో కాఫీషాపులు ప్రారంభిస్తున్నామని నమ్మించాడు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖాజాగూడ ప్రాంతాల్లో రూ.5.8కోట్లతో ప్రారంభిస్తున్న ఈ వ్యాపారంలో నగరంలోని పలువురు వ్యాపారవేత్తలు షేర్లు కలిగి ఉన్నారంటూ నమ్మబలికాడు. తన సంస్థలో 10శాతం పెట్టుబడి పెట్టాలని కోరాడు. దీంతో కాంతిదత్ సూచనల రూ. 58లక్షలు పెట్టుబడి పెట్టిన అక్షయ్‌కు 10శాతం షేర్లు ఇస్తున్నట్లు బోగస్ అగ్రిమెంట్ రాసిచ్చాడు. అయితే ఆరునెలలు కాఫీ షాపు నడిపించి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఖాళీ చేయడంతో పాటు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించాడు. ఇటీవల జూబ్లీహిల్స్‌తో పాటు సీసీఎస్‌లో కాంతిదత్ అరెస్టయినట్లు తెలుసుకున్న అక్షయ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కాంతిదత్‌తో పాటు అతడి తల్లి శ్రీదేవి తొనంగి, డ్రైవర్ హరీష్‌ల మీద బీఎన్ఎస్ వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

మహిళలపై ఆగని వేధింపులు

289 మందికి షీటీమ్స్ కౌన్సిలింగ్

మహిళలను వేధిస్తున్న వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇస్తున్న విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ డా.లావణ్య

సిటీబ్యూరో, మే 23(నమస్తే తెలంగాణ): నగరంలో మహిళలను వేధిస్తున్న 289 మందికి హైదరాబాద్ విమెన్ సొసైటీ విభాగం షీటీమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జనవరి నుంచి ఏప్రిల్ వరకు మహిళలపై వివిధరకాలుగా వేధింపులకు పాల్పడిన వారికి మనోజాగృతి సంస్థతో కలిసి ఈ కౌన్సిలింగ్ నిర్వహించినట్లు విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ డా.లావణ్య తెలిపారు. యువత డ్రగ్స్, ఆల్కహాల్‌తో పాటు చెడు స్నేహాల వల్ల చెడిపోతుందని, దీనివల్ల వారి క్యారెక్టర్‌తో పాటు విచక్షణ కోల్పోతున్నారని ఇది ప్రతి ఒక్కరూ గ్రహించి సమాజంలో గౌరవంగా మెదలుకోవాలని కౌన్సిలింగ్‌కు హాజరైన వారిని ఉద్దేశించి లావణ్య తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌కు హాజరైన కొందరు మాట్లాడుతూ తమ ప్రవర్తన వల్ల చాలా మంది బాధపడ్డారని, తమ వల్ల తమ కుటుంబాల పరువు కూడా పోతున్నదని, భవిష్యత్‌లో ఇలాంటివి చేయమని చెప్పారు. కౌన్సిలింగ్ తీసుకున్న వారిలో 271 మంది మేజర్లు, 18 మంది మైనర్లు ఉన్నారని వీరితో పాటు 15మంది పేరెంట్స్‌కూడా పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతాచల్లా, కైరి త్రినాథ్ గౌడ్, స్వాతినశశి, శ్రీలత, సయ్యద్ అబీదాబేగమ్ తదితరులు పాల్గొన్నారు.

యూట్యూబ్‌లో ప్రకటనలు నమ్మొద్దు

బినోమో యాప్‌లో ట్రేడింగ్‌తో మోసం

ప్రైవేట్ ఉద్యోగికి రూ.2.32 కోట్లు టోకరా

నాలుగేండ్లు .. 434 ట్రాన్సాక్షన్స్‌లు

సిటీబ్యూరో, మే 23 (నమస్తే తెలంగాణ): బినోమో పివోట్ ఇన్వెస్టింగ్ యాప్ నుంచి స్టాక్ ట్రేడింగ్‌లో మంచి లాభాలొస్తాయని యూట్యూబ్‌లో ప్రకటనను చూసిన నమ్మి స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెట్టిన ఓ ప్రైవేట్ ఉద్యోగి రూ. 2.32 కోట్లు మోసపోయాడు. ఇంజాపూర్‌కు చెందిన బాధితుడు 2021 అక్టోబర్‌లో యూట్యూబ్‌లో బినోమో పివోట్ ఇన్వెస్టింగ్ యాప్ గూర్చి ప్రకటన చూసి ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో నుంచి ట్రేడింగ్ చేస్తే భారీ లాభాలు సంపాదించవచ్చంటూ దానికి తగిన మెలుకువలు, స్ట్రాటజీస్ గూర్చి వివరించారు. మొదట రూ. 2 వేలు పెట్టుబడి పెట్టి ప్రారంభించాడు. లాభాలు రావడంతో నెమ్మదిగా పెట్టుబడిని పెంచుతూ వచ్చాడు. యాప్ ద్వారా పెట్టుబడి పెట్టగా వచ్చిన లాభాలను తన పేటీఎం వ్యాలెట్ నుంచి విత్ డ్రా చేసుకుంటూ వచ్చాడు. రోజు వారీగా రూ. 5 వేల వరకు విత్ డ్రా చేసుకునే అవకాశమిచ్చారు. కొన్నాళ్ల తర్వాత ఇలా తక్కువ పెట్టుబడితే సంపాదన ఎక్కువ ఉండదని వీఐపీ ప్రెస్టేజ్ సభ్యత్వం తీసుకుంటే అందులో మీ డిపాజిట్లపై ఇన్సూరెన్స్ కూడా ఉంటుందంటూ నమ్మించాడు. దీంతో తన పెట్టుబడిని పెంచుతూ వచ్చాడు. అప్పటి నుంచి నష్టాలు రావడం ప్రారంభమైయ్యాయి. అక్కడి నుంచి కస్టమర్ కేర్ నుంచి ఫోన్ చేసి మీ స్ట్రాటజీ అలా కాదు. ఇంకా కొంత పెట్టుబడి పెట్టండి మీకు లాభాలు వస్తాయంటూ నమ్మి స్తూ పెట్టుబడిని లక్షల్లోకి తీసుకెళ్లారు. ఇలా సుమారు నాలుగు సంవత్సరాలలో 434 ట్రాన్సాక్షన్స్‌లతో రూ. 2,40,85, 778 పెట్టుబడి పెట్టగా ఆరు సార్లు రూ. 8,24,997 లాభంగా తిరిగి ఇచ్చారు. మొత్తంగా రూ. 2,32,60, 781 మోసపోవడంతో బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

జూబ్లీహిల్స్‌లో హైడ్రా కూల్చివేతలు

- నాలా ఆక్రమణల తొలగింపు
- పార్కులోకి రోడ్డు పునరుద్ధరణ

జూబ్లీహిల్స్ రోడ్ నెం 41లో అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న బుల్డోజర్

బంజారాహిల్స్, మే 23: జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ గుడి సమీపంలో జీహెచ్ఎంసీకి చెందిన పార్కుకు వెళ్లేదారిని మూసేయడంతోపాటు పాటు నాలాపై నిర్మించిన ఆక్రమణలను హైడ్రా సిబ్బంది శుక్రవారం కూల్చివేశారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్ నెం 41లో పెద్దమ్మ గుడి పక్కన సుమారు రెండు ఎకరాలు జీహెచ్ఎంసీ పార్కు స్థలం ఉంది. దానిని అనుకుని అవసరాల రుక్మాంగదరావు అనే వ్యక్తికి 1000 గజాల ప్లాట్ ఉంది. దీనిలో 200 గజాల విస్తీర్ణంలో ఇంటిని కట్టి కే.శ్రీనివాస్ అనే వ్యక్తికి పదిహేనేళ్ల క్రితం అద్దెకు ఇచ్చాడు. కాగా పెద్దమ్మగుడిని అనుకుని సుమారు రూ.200కోట్ల విలువైన రెండు ఎకరాల జీహెచ్ఎంసీ పార్కు స్థలం ఉంది. ఆ స్థలంలోకి వెళ్లడానికి గతంలో 30 ఫీట్ల రోడ్డు ఉండేది. అయితే రుక్మాంగదరావు నుంచి ఇంటిని అద్దెకు తీసుకున్న శ్రీనివాస్ ఇంటి ముందున్న ఖాళీ స్థలంతో పాటు నాలాను సగం రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఆ పార్కులోకి వెళ్లేందుకు అవకాశం లేకుండా ప్రహరీ నిర్మించుకుని సొంతంగా వాడుకుంటున్నారు. సుమారు 1000 గజాల స్థలాన్ని ఆక్రమించుకుని నిర్మాణాలు చేసి హోటళ్లు, టెంట్‌హౌజ్, హాస్టల్, కారు మెకానిక్ షెడ్డు తదితర వ్యాపారాలకు అద్దెకు ఇచ్చి లక్షలాది రూపాయలు అద్దెలు వసూలు చేసుకుంటున్నాడు. కాగా నాలాతో పాటు పార్కుకు వెళ్లేరోడ్డును ఆక్రమించాడంటూ జూబ్లీహిల్స్ సొసైటీతో పాటు స్థానికులు హైడ్రాకు ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిన అనంతరం ఆక్రమణలను నిర్ధారించారు. ఆక్రమణల తొలగింపుపై కిరాయిదారుడికి హైడ్రా నోటీసులు జారీ చేయగా హైకోర్టును ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు విచారించిన హైకోర్టు ఆక్రమణలను తొలగించాల్సిందే అంటూ తీర్పు ఇచ్చింది. దీంతో శుక్రవారం ఉదయాన్నే హైడ్రా రంగంలోకి దిగి భారీ హిటాచీలు, జేసీబీల సాయంతో కూల్చివేతలు చేపట్టారు. రెండు భారీ భవనాలతో పాటు నాలాపై నిర్మించిన ప్రహరీలను కూల్చేసిన

అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు

హైడ్రా సిబ్బంది జీహెచ్ఎంసీ పార్కు స్థలంలోకి వెళ్లేలా రోడ్డును పునరుద్ధరించారు. ఈ స్థలాన్ని జీహెచ్ఎంసీ పార్కుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

ముగిసిన శ్రావణ్ పోలీసు కస్టడీ

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మే 23 (నమస్తే తెలంగాణ) : ఓ మీడియా సంస్థ ప్రతినిధి శ్రావణ్‌కుమార్ ఒక్కరోజు కస్టడీ శుక్రవారం పూర్తికావడంతో కోర్టు ఎదుట హాజరుపర్చారు. నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తూ 12వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం నిందితుడిని చంచల్ గూడ జైలుకు తరలించారు. నిందితుడి నుంచి అధికారులు పలు కీలక విషయాలు సేకరించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్ల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కస్టడీలో సేకరించిన సాక్షాదారాల్ని సీసీఎస్ (సెంట్రల్ క్రైమ్ సెంటర్) అధికారులు కోర్టుకు సమర్పించనున్నారు. కస్టడీ సమయం సరిపోలేదని, రెండు రోజుల కస్టడీని కోరుతూ పిటీషన్‌ను దాఖలు చేసేందుకు సీసీఎస్ పోలీసులు యోచిస్తున్నారు. పరారీలో ఉన్న మిగతా నిందితులను త్వరలో అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ముమ్మర గాలింపు చర్యలుచేపట్టారు. రూ.6,58,47,883 కోట్ల డబ్బును ఆఖండ్ ఇన్ఫ్రాటెక్ ఇండియా ప్రై.లి.కు చెల్లించకుండా, ఇనుప ఖనిజాన్ని కూడా సరఫరా చేయకుండా తమ కంపెనీని శ్రావణ్ మోసం చేశాడని ఏ.ఆకర్ష్ క్రిష్ణ ఫిర్యాదు నేపథ్యంలో సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ శ్రావణ్‌కుమార్ ఆరవ ముద్దాయిగా కోర్టు ఎదుట లొంగిపోయి బెయిల్‌పై విడుదలయ్యారు.

ప్రేమపేరుతో బాలికపై లైంగికదాడి

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

బంజారాహిల్స్, మే 23: ప్రేమపేరుతో బాలికకు మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే.. లంగర్‌హౌజ్ ప్రాంతానికి చెందిన కార్తీక్(34) ప్రైవేటు ఉద్యోగం జీవనం సాగిస్తున్నాడు. భార్య గర్భవతి కావడంతోఅతడికి సాయం చేసేందుకు వచ్చిన బంజారాహిల్స్ ప్రాంతానికి చెందిన దూరపుబంధువైన బాలిక(17)కు మాయమాటలు చెప్పిన కార్తీక్ ప్రేమిస్తున్నానంటూ నమ్మించాడు. గత కొన్నినెలలుగా బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. కాగా రెండునెలల క్రితం బంజారాహిల్స్‌లోని బాలిక నివాసం నుంచి ఆమెను తీసుకుని వెళ్లాడు. ఈ వ్యవహారంపై బాలిక తల్లి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బంధువుల ఇంటికి తీసుకువెళ్లినట్లు తేలడంతో పోలీసులు ఆమెను గుర్తించి తీసుకు వచ్చారు. బాలిక ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం మైనర్ మీద లైంగికదాడి చేసినట్లు తేలడంతో నిందితుడు కార్తీక్ మీద పోక్సో కేసు నమోదు చేశారు. ఈ మేరకు శుక్రవారం నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కరెంట్ కనెక్షన్ కట్ చేస్తామంటూ..

విశ్రాంత ఆర్మీ అధికారికి టోకరా

బంజారాహిల్స్, మే 23: కరెంట్ బిల్లు కట్టకపోవడంతో మీ కనెక్షన్ కట్ చేయాల్సి ఉంటుందంటూ కాల్ చేసి విశ్రాంత ఆర్మీ అధికారి వద్దనుంచి డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్లపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. వివరాల్లోకి వెళ్తే..జూబ్లీహిల్స్ రోడ్ నెం 10(సీ)లోని ఎంపీ ఎమ్మెల్యే కాలనీలో నివాసం ఉంటున్న విశ్రాంత ఆర్మీ అధికారి ఘన్‌శ్యామ్ పాండే(82)కు నెలరోజుల క్రితం మెసేజ్ వచ్చింది. కరెంట్ బిల్లు కట్టకపోవడంతో ఏక్షణంలోనైనా కనెక్షన్ కట్ చేస్తామంటూ మెసేజ్‌లో పేర్కొన్నారు. బిల్లు వివరాలు తెలుసుకునేందుకు ఫోన్ చేయాలంటూ ఒక నెంబర్ ఇచ్చారు. సదరు నెంబర్‌కు ఫోన్ చేసిన ఘన్‌శ్యామ్ పాండే తాను కరెంట్ బిల్లు చెల్లించానని చెప్పాడు. బిల్లుకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు తాను పంపిస్తున్న లింక్ ద్వారా రూ.10 చెల్లించాలని ఆగంతకుడు చెప్పడంతో లింక్ ఓపెన్ చేయగా బ్యాంక్ ఖాతానుంచి రూ.46వేలు కాజేశారు. దీంతో తాను మోసపోయినట్లు తెలుసుకున్న ఘన్‌శ్యామ్ పాండే సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదుచేయడంతో పాటు శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నకిలీ సేల్‌డీడ్స్ కొన్న ఐదుగురు అరెస్ట్

నకిలీ డాక్యుమెంట్ల తయారీ ముఠాను విచారిస్తున్న రాచకొండ పోలీసులు

సిటీబ్యూరో, మే 23 (నమస్తే తెలంగాణ): నకిలీ సర్టిఫికెట్లు, నకిలీ సేల్‌డీడ్స్ కేసులో రాచకొండ పోలీసులు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారం రోజుల క్రితం ఎల్బీనగర్ ఎస్ఓటీ, సరూర్‌నగర్ పోలీసులు సంయుక్తంగా నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అరెస్ట్ చేసిన ఐదుగురిని పోలీసులు కస్టడీలోకి తీసుకొని మొదటి రోజు విచారించారు. ఈ విచారణలో ప్రధానంగా 280 నకిలీ సేల్‌డీడ్స్ ఎక్కడకు వెళ్లాయనే విషయంపై ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా ఐదుగురి పేర్లు నిందితులు వెల్లడించడంతో ఆ ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాత తేదీలతో నోటరీలు తయారు చేసి ప్లాట్లను విక్రయించినట్లు విచారణలో తేలింది. దీంతో ఈ ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏడాది కాలంగా 280 నకిలీ సేల్‌డీడ్స్ తయారు చేసి విక్రయించినట్లు ప్రాథమిక విచారణలో వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ కేసును భిన్న కోణాలలో దర్యాప్తు చేస్తున్నారు.

ఫైనాన్స్ పేరుతో వసూళ్లు

వాహనాదారుడి వద్ద డబ్బులు వసూలు చేసిన దొంగలు

బండ్లగూడ, మే 23 : ఫైనాన్స్ ప్రతినిధులమని చెప్పి ఓ ద్విచక్ర వాహనం దారుడి వద్ద నుంచి అక్రమంగా డబ్బులు వసూల చేసి పారిపోయిన దొంగలను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం... మొయినాబాద్ మండలం కుతుబుద్దీన్‌గూడకు చెందిన మహ్మద్ అబ్దుల్ బషీర్ ఈ నెల 20వ తేదీన తన బంధువుకు చెందిన షైన్‌బైక్‌పై అత్తాపూర్ నుంచి వెళ్తుండగా పిల్లర్ నెంబర్ 161 వద్ద ఇద్దరు వ్యక్తులు వచ్చి బైకును అడ్డగించారు. బషీర్‌తో ఈ బైక్ ఫైనాన్స్‌లో ఉందని చెప్పి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారు. డబ్బులు చెల్లించాలని లేదంటే వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. కాదు కూడదంటే రూ.8 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బషీర్ మీ గుర్తింపు కార్డులు చూపాలని అడగడంతో అతనిపై దాడి చేసి రెండువేలు కాచేశారు. అనంతరం బషీర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు అత్తాపూర్ సిక్‌చావనికి చెందిన సర్దార్ హర్బజన్‌సింగ్, సచిన్ అనే ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఐదు హాస్టళ్ల కిచెన్లు సీజ్

30 హాస్టళ్లకు నోటీసులు , రూ. 2.5 లక్షల జరిమానా

సిటీబ్యూరో, మే 23 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీ పరిధిలో నిబంధనలు పాటించని హాస్టళ్లపై ఫుడ్ సేఫ్టీతో పాటు ఇతర శాఖలతో ఏర్పడిన టాస్క్ ఫోర్స్ బృందాలు శుక్రవారం అమీర్‌పేట, అశోక్ నగర్, దిల్ సుఖ్‌నగర్‌లోని పలు హాస్టళ్లను తనిఖీ చేశారు. మొత్తం 58 హాస్టళ్లను తనిఖీ చేసి, 30 హాస్టళ్లకు నోటీసులు జారీ చేసి ఐదు హాస్ట్ కిచెన్లను మూసి వేశారు. అంతేకాక నిబంధనలు పాటించని వాటికి రూ. 2,45,500/- జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★Wanted Investor for Gents Hair Cutting Saloon Business at Hyderabad. Good Returns. Contact: 7075526841, 7075519740. NT-342951

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325317

OLD AGE HOME

★వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో, వ. 7981467036, 9391039990, 6281125552. NT-336499

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-330862

PLOT FOR SALE

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

★రియల్ ఎస్టేట్ చరిత్రలో మొదటిసారి నెలకు 2% పేమెంట్ చెల్లించడం ద్వారా DTCP & RERA approved విల్లా ప్లాట్లను సొంతం చేసుకోండి... 6304274859. NT-325315

★15 Days EMI 2900 DTCP 5500 per Sq.yard Near Hyderabad International Airport Near Shadnagar. 111 Sq.yards 4 Lakhs pay 70 & Registration, Bank Loan. 8978181683. NT-330891

★3 వేల నుండి 16 వేల వరకు గజం, HMDA & RERA అప్రూవ్డ్ & GP Plots (LRS) కలవు. వరంగల్ హైవే, విజయవాడ సాగర్ హైవేలలో ఓపెన్ ప్లాట్లు 70% లోన్ &